రాగం: నీలాంబరి

తాళం: ఆది

దీనుడ నేను దేవుడవు నీవు

నీ నిజ మహిమే నెరపుట గాక

1. మతి జనన మెరుగ మరణం బెరుగను

ఇతవుగ నినునిక నెరిగేనా

క్షితిపుట్టించిన శ్రీపతివినీవే

తతి నాపై దయ దలతువుగాక

2. తలచపాపమని తలచపుణ్యమని

తలపున ఇక నిను తలచేనా

అలరిన నాలో అంతర్యామివి

కలుష మెడయ నను గాతువు గాక

3. తడవ నాహేయము తడవ నామలినము

తడయక నీ మేలు తడవేనా

విడువలేని శ్రీవేంకట విభుడవు

కడదాక నికగాతువుగాక